# 13

# కళ్ళు తెరిపించగల మరియు మూయించగల వ్యక్తి

## (2 రాజులు 6:8-17)

ఎలీషా యొక్క బహిరంగ సేవా భాగానికి మనం వచ్చాం. మన పఠనంలోని ప్రారంభ భాగంలో మూడు సైన్యాలను ఎలీషా కాపాడినట్లు చదువుకున్నాం. యిక మిగతా జరిగినవన్నీ వైయక్తిక సేవగా పరిగణించవచ్చు. నయమానును స్వస్థత పరచినది మొదలుగా, మిగత జరిగిన సంభవాలు ఆ కథలోని ఆయా భాగాలుగా నయమాను దేశాధికారులతోవున్న బాంధవ్యం చుట్టూ పరిభ్రమిస్తాయి.

ఈ విభాగాల్లోని మొదటి పాఠంలో నేను చెప్పిందేమంటే, ఏలీయా (రాజకీయ, సాంఘీక) కార్యకలాపాలకు దూరంగా తన సేవను కొనసాగించినాడు. కాని ఎలీషా "సమాజ సేవలో అన్ని కార్యకలాపాల్లో" నిలిచి పని చేశాడు. దీంట్లో ఏది మంచిది? దీనికి జవాబేమంటే అదంతా పరిస్థితుల మీద ఆధారపడియున్నది. ఏలీయా దినాల్లో ఏ అధికార గణం మధ్యవుండి పనిచేసే అవకాశాలు లేవు, అందుచేత "దానికి బయటవుండి" పనిచేసే వ్యక్తి దేవునికి కావలసివచ్చింది. ఎలీషా తన సేవను ప్రారంభించినప్పటికి పరిస్థితులు కొంత మారినవి. ఇప్పుడు దేవుడు తనకోసం పనిచేసే వ్యక్తి "అధికారి గణం మధ్య" పనిచేయడానికి ఒక పనివాడు కావాలని కోరుకున్నాడు. ఎలీషా కూడ అదే చేశాడు. ఆ విషయాన్నే యింకా ముందు పాఠాల్లో మనం చూడగలము.

ఇప్పుడున్న ఈ పఠనంలో రాబోయే పాఠ్యభాగాల్లో ఎలీషా జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను చూస్తాం. ఈ పాఠ్యాంశంలో ప్రవక్త కళ్ళు మూయించి తెరిపిస్తాడు. ఈ కథలో మనకు కావలసిన పాఠాలున్నాయి.

### నిరుత్సాహపడిన రాజు (6:8-14)

వర్ణన యిలా మొదలవుతుంది, "సిరియా రాజు ఇశ్రాయేలుతో యుద్ధము చేయవలెనని కోరి" (8ఎ వచనం). ఈ రాజు బహుశ బెన్హదదు అయుంటాడు (24 వచనం). ఆరాముకు ఇశ్రాయేలుకు మధ్య నిరంతర పోరాటం చెలరేగుతునేవుంది. ఈ కథ జరుగుతున్న సందర్భంలో ఇశ్రాయేలుతో బెన్హదదు "యుద్ధంలో" ఉన్నాడు, ఇశ్రాయేలు సరిహద్దు ప్రాంతాలకు సైన్యాలను పంపే పనిలో ఉన్నాడు (చూడు 5:2; 6:23బి).

#### విఫలమైన ప్రణాళికలు

బెన్హదదు తన సేనా నాయకులను సమకూర్చి ప్రణాళికను ఆలోచిస్తుండవచ్చు: "ఫలాని స్థలమందు మన దండు పేట ఉంచుదమని చెప్పెను" (6:8బి). యిక్కడ "క్యాంపు" (దండు) అనే మాటకు సరైన అర్థం లేకపోవడం అంటే గుడారాలు వేసుకోడానికి స్థలం వెదుక్కోవడమే

కాదు. యిక్కడ REB ఏం చెబుతుందంటే, "ఫలాని ఫలాని విధానంలో దండెత్తుదాము అని." CJB ఏం చెబుతుందంటె, "ఫలాని స్థలంలో శిబిరం వేసియుంటాను" అని. యిక్కడ రాజు ఇశ్రాయేలీయుల సైన్యాలను చుట్టుముడతాను అనిగాని, ఇశ్రాయేలు రాజులను పట్టుకొని వారిని ఆశ్చర్యపర్చడానికిగాని (యిక్కడ 9వ వచనంలోని "నీవు" అన్న మాట గమనియుము). ఏదియెలావున్నా, అతడు ప్రణాళికవేసి వలవన్నాలని ప్రయత్నించినా కుదరలేదు ఎందుకంటే దాన్ని వారు ముందుగానే పసిగట్టి బందోబస్తులోయున్నారు కాబట్టి అతని సైన్యాలు తిరుగు ముఖం పట్టవలసి వచ్చింది (10ఎ వచనం).

రాజు ఎందుకు నిరుత్సాహ పడవలసి వచ్చిందంటే దేవుడు ఎలీషాకు ఆ ప్రణాలిక గురించి ముందుగానే తెలియజేస్తున్నాడు కాబట్టి. గేహజీ యొక్క కార్యకలాపాలను గురించి కూడ ప్రవక్త ఎరిగియున్న రీతిగా (5:26ఎ), అతడు బెన్హదదు పన్నాగాలను కూడ పసిగట్టుచున్నాడు. ఇశ్రాయేలు రాజుకు ఎలీషా ఈ సమాచారాన్ని అందిస్తునేవున్నాడు (బహుశ యోరాము) (6:9ఎ). యోరాము అంటే ఎలీషాకు యిష్టం లేదు (3:13, 14 చూడు), ఈ విషయంలో అతడైతే తన వ్యక్తిగత ద్వేషాన్ని మాత్రం యితరులపై చూపించలేదు. ఎందుకంటే, అతడు దేశాన్ని కాపాడడానికి దేవుడు నియమించినవాడు కాబట్టి.

ఎలీషా ఈ సందేశాన్ని రాజుకు తెలియజేశాడు: "–ఫలాని స్థలమునకు నీవు పోవద్దు, అచ్చటికి సిరియనులు వచ్చి దిగియున్నారని తెలియజేసెను" (6:9బి). యిక్కడ "నీవు" అనే మాట రాజుయొక్క సైన్యానికి వర్తించవచ్చు లేదా ప్రత్యక్షంగా రాజుకే వర్తించవచ్చు. యోరాము యిప్పటికే ఎలీషా గురించి బాగా తెలుసుకొనియున్నాడు (3:18, 24; 5:8). అందుకే ప్రవక్త ఏదైనా చెప్పినట్టయితే తప్పక పాటించాలి అని గ్రహించాడు. అందువల్ల తనకు వచ్చిన సమాచార ప్రకారం ప్రవర్తించాడు: "ఇశ్రాయేలు రాజు దైవజనుడు తనకు తెలిపి హెచ్చరిక చేసిన స్థలమునకు పంపి సంగతి తెలిసికొని తనవారిని రక్షించుకొనెను" (6:10ఎ వచనం).

ఆరాము రాజుకు మాటిమాటికి, ఒక సారి కాదు అనేక సార్లు భంగపాటు కలిగింది (10బి వచనం) – అనేక సార్లు ఏకకాలిక సంభవం. 11 వచనం ప్రకారం, "సిరియా రాజు కల్లోలపడి" అని ఉంది (11ఎ వచనం). యిక్కడ హెబ్రీ పదం "కల్లోలపడి" అంటే "తుఫానుతాకిడికి తట్టుకోలేకపోవడం" అని అర్థం. CEV రాజు "కోపోద్రికుడగుట" అని చెబుతుంది.

తన సిబ్బందిలో ఎవడో ఒకడు మోసగాడు దేశద్రోహి ఉన్నాడని ఆరాము రాజు నిశ్చయించుకున్నాడు. తన ప్రణాళికన్నింటిని పసిగట్టి శత్రువుకు చెరవేస్తున్నాడని గ్రహించాడు. వెంటనే అతడు తన సైన్య సలహాదారులందరిని సమావేశపరచి వారినిలా అడిగాడు, "–మనలో ఇశ్రాయేలు రాజు పక్షము వహించిన వారెవరైనది మాకు తెలియజెప్పరాదా అని వారిని అడుగగా" (11బి వచనం). "ఇశ్రాయేలు రాజుకు నన్ను పట్టిస్తున్న ద్రోహియైనవాడు నా అధికారుల్లో ఒకడున్నాడు వాడెవడు?"[2] అని సెప్టుజెంటులో ఉంది.

పరిస్థితులు ఎంతో ఉత్కంఠతో ఉన్నాయి. ఎవరికైనా శిక్షపడాలంటే నియంతలు ఎవరినైనా అనుమానించి నందువలననే. అక్కడున్న వారిలో ఒకడు యిలా అన్నాడు: "–రాజువైన నా యేలినవాడా, ఇశ్రాయేలురాజు పక్షమున ఎవరును లేరుగాని ఇశ్రాయేలులోనున్న ప్రవక్తయగు ఎలీషా మీ అంతఃపురమందు మీరు అనుకొనిన మాటలు ఇశ్రాయేలీయులకు

తెలియజేయుననెను" (12 వచనం). "మీ అంతఃపురమందు మీరు అనుకొనిన మాటలు" ఈ మాటలు అలంకార రూపకంగా వాడబడినవి. ఎందుచేతనంటే అవెంతో మర్మంగా వుండవలసినవి అనే ఆలోచనద్వారా (ప్రసంగి 10:20తో పోల్చి చూడు).

ఈ సందర్భంలో మీరు నేను ఒక విషయం గుర్తుంచుకోవాలి. అదేమంటే మనం ఏది చేసినా, ఏది మాట్లాడినా, ఏది ఆలోచించినా ఏది కూడ ప్రభువుకు మరుగుపరచబడలేదు. "మరియు ఆయన దృష్టికి కనబడనిది ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నవి" (హెబ్రీయులకు 4:13). హెన్రి బ్లంట్ అనే భక్తుడు యిలా అంటున్నాడు: "దేవుడు అంతా చూస్తున్నాడు అని మనం అంటాం అన్ని వినేవాడు, సమస్త జ్ఞానానికి అతీతుడు అని అంటాం, కాని మనం జీవించే విధానం ఎలావుంటున్నదంటే ఆయన గ్రుడ్డివాడు, ఆయన చెవిటివాడు, ఆయన జ్ఞానంలేని అమాయకుడు అన్నట్లుంటుంది."[3]

యిక్కడ ఈ వ్యక్తికి ఎలీషాకు వర్తమానం ఎలా తెలిసింది? యిక్కడ 12వ వచనంలోని సేవకుడు నయమాను, నయమాను యొక్క అభిప్రాయమేమంటే ఎవరైతే నయం కాని రోగాన్ని నయం చేయగలరో వారికి తెలియబడదు అన్నదాన్ని తెలుసుకోవడానికేం కష్టం కాదు. ఏదెలావున్నా దీనికి ఎంతో సూక్ష్మమైన జవాబువున్నది. ఆరామియులకు వారివారి గూఢాచారులున్నారు. వారిలో ఒకడు ఇశ్రాయేలు సైనికులు మాట్లాడుకోవడం విన్నాడు, అదేమంటే ఎలీషా వారు విజయం పొందడానికి ఎలా సహాయం చేశాడో అన్న సంగతి గురించి.

**తప్పక విఫలమయ్యే ప్రణాళిక**

ఎలీషా గురించి, ఒక సామాన్యుడైన మనిషి యొక్క మాటలపట్ల రాజు నమ్మిక యుంచాడంటే, అది ఏమని తెలుపుచున్నదంటే, ప్రవక్త యొక్క అద్భుత శక్తిని గురించి నయమాను బెన్హదదుకు సమాచారమందించాడని. యిక్కడ రాజుయొక్క సైనిక ఉద్దేశమేమంటే, ఇశ్రాయేలీయులను ఓడించడం కాదు, లేక యోరామును బంధించాలనీ కాదు, కాని తన సైనిక ప్రణాళికలను వ్యూహ రచనలను ప్రారంభిచక ముందే ఎలీషాను నిస్సత్తువ చేయాలని, అతని శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని. తన గూఢాచారులకు యిలా సూచనలిచ్చాడు: "–నేను మనుష్యులను పంపి అతని తెప్పించునట్లు నీవు వెళ్లి అతడుండు చోటు చూచి రమ్ము అని సెలవిచ్చెను" (2 రాజులు 6:13ఎ).

"యిదిగో అతడు దోతానులోవున్నాడు" అంటూ వెంటనే వారు మర్తమానంతో తిరిగి వచ్చారు (13బి వచనం). దోతాను గ్రామం సమరయకు ఉత్తరంగా పదకొండు పన్నెండు మైళ్ళ దూరంలో ఉన్నది. ఈ దోతాను ప్రాంతంలోనే అనేక సంవత్సరాల క్రితం యోసేపు సహోదరులు అతణ్ణి ఒక గుంటలో పడవేసిరి (ఆదికాండము 37:17–24 చూడు). ఒక రచయిత అంటాడు "అది ఒక అపాయ గమ్యం"[4] అని. ఎలీషా నివాసం సమరయలోనే ఉన్నది (2 రాజులు 5:3, 9; 6:24, 32ఎ). కాని అతడు తన సేవా కార్యక్రమంలో ఎంతో విస్తృతంగా తిరిగాడు. అతడు దోతానుతో ఏదో ముఖ్యమైన పనిలో నిమగ్నమయ్యాడు అందుచేత అతడు కూడ ఎక్కువ కాలంవుండవలసి వచ్చింది.

ఎలీషా ఆచూకి బెన్హదదుకు తెలిసింది, "కాబట్టి రాజు అచ్చటికి గుఱ్ఱములను రథములను

గొప్ప సైన్యమును పంపి" (6:14ఎ) "అతని తెప్పించెను" (13 వచనం). తన సైనికులు అతణ్ణి సజీవంగా కాని, చంపిగాని తీసుకొని వచ్చినా సరే అతనికేం అభ్యంతరం లేదు. రాజు తన సైన్యానంతటిని పంపలేదు (24 వచనంలో పోల్చు), ఏదైతేనేం అతడు మామూలుగా పంపే గుంపుకంటే యింకా ఎక్కువ మందినే పంపించాడు. ఆ సైన్యంలో ఎంతోమంది కాల్బలము ("గొప్ప సైన్యం"), ఆశ్వదళము ("గుఱ్ఱములు") మరియు రథాలున్నాయి ("రథములు"). ఒక చిన్న దోతానును చుట్టుముట్టాలంటే పెద్ద సైన్యమే కావాలి.

రాజుయొక్క ఆలోచనా శక్తిని చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కాలుగుతుంది. ఎలీషా గనుక యితని యుద్ధ ప్రణాళికల గురించి తెలిసికొనియుంటే, మరి ఈ ప్రణాళికను గురించి కూడ ఎందుకు తెలుసుకోలేదు? ఒకవేళ ఎలీషా తన అంతఃపురములో అతను మాట్లాడిన మాటలు కూడ వినగల్గినాడంటే (12 వచనం), రాజు అతన్నెందుకు వలవన్నాలని చూస్తున్నాడు? ఈ ప్రణాళికంతా మొదటినుండి విఫలమైందే, కాని మానవతా రీత్యా అదేదో గొప్ప ప్రణాళిక అన్నట్టు కనిపించవచ్చు.

దోతానులో సరిగా మధ్య రాత్రికల్లా చేరుకోవాలని సైన్యం నిర్ణయించుకుంది (14బి వచనం) ఎందుకంటే ఎలీషాను కళ్ళుగప్పి చిన్నగా పట్టణంలో జొరబడవచ్చని, వారు వెంటనే "పట్టణమును చుట్టుకొనిరి" (14సి వచనం). యిక్కడ ప్రవక్త తప్పించుకునే మార్గమే లేదు.

## భయకంపితుడైన సేవకుడు (6:15)

జరిగేదంతా ఎలీషాకు తెలుసు, కాబట్టి అతనికి నిద్ర భంగం కలుగలేదు. ఎందుచేతనంటే, ఎన్నడు కునుకని నిద్రపోని వానియందు అతడు నమ్మికయుంచియున్నాడు కాబట్టి (కీర్తనలు 121:4).

### గొప్ప అధిగమించిన శక్తి?

ప్రవక్త యొక్క "పనివాడు" ప్రొద్దునే లేచి ఆలా బైటకెళ్ళాడు (2 రాజులు 6:15ఎ). ఈ సంఘటన నయమాను స్వస్థత పడిన సమయం కంటె ముందు జరిగివున్నట్టయితే యితడు గేహాజీ అయుండవచ్చు. ఎలీషా మరొక సేవకుని సంపాదించుకున్నాడు అని అర్థమవుతుంది (5:27), బహుశ తర్ఫీదు తీసుకుంటున్న ప్రవక్త విద్యార్థి అయుంటాడు. అలా అయితే 9:1లో పేర్కొనబడిన తర్ఫీదు పొందుచున్న ప్రవక్త అయుంటాడు. ఈ క్రొత్త సేవకుని గురించి చదవడం మనకు యిదే మొదటిసారి.

బహుశ అతడు ప్రొద్దునే లేచి నీళ్ళు తోడుకొని రాడానికి వెళ్ళియుంటాడు, యింకా ఆ దినమంతా అతడు చేయవలసిన పనులకు సంసిద్ధుడవడానికి సన్నాహాలు చేసుకొంటూ యుండవచ్చు. లేదా ఎలీషాతో తిరిగి సమరయకు వెళ్ళే ప్రయాణానికి సంసిద్ధుడవుతూ యుండవచ్చు. ఇదంతా అయుండవచ్చు లేదా అతడు రాత్రి ఏదో పెద్ద శబ్దాలు విన్నాడు (అంటే ఆ సైన్యం దాపునకు రావడం) కాబట్టి అసలు అదేంటో చూద్దామన్నట్టు తెల్లవారే మసక మసక వెలుగులో బయటకు తొంగి చూచియుంటాడు.[5]

అతడు ఎందుకు బైటకొచ్చాడో ఏమోగాని అతడు చూచిన దృశ్యం అతణ్ణి భయపెట్టింది: "గుఱ్ఱములును రథములును గల సైన్యము పట్టణమును చుట్టుకొనియుండుట కనబడెను" (6:15బి).

> అతడు తన దృష్టి సారించినంత దూరాన – తూర్పుకైతేనేం, ఉత్తరంగా దక్షిణంగా నైతేనేం ఆ పట్టణాన్ని ఆరామియుల సైన్యం చుట్టుముట్టింది. ... అప్పుడప్పుడు ఉదయిస్తున్న ఉదయభానుని కిరణాల వెలుగులో ... సైనికుల శిరస్త్రాణాలు, కత్తులు, గుదియలు ధగధగ మెరుస్తున్నాయి. రాథాలు కిర్రు కిర్రు ధ్వనులు, ఆశ్వాల సకిలింపులు, అరామియుల సైన్యాన్ని నడిపిస్తున్న అధికారుల అరుపులను సంభాషణలను ఈ సేవకుడు వింటున్నాడు.[6]

ఇశ్రాయేలు రాజుతో ఎలీషాకున్న ఉత్తరప్రత్యుత్తరాలను గురించి బాగా ఎరిగిన ఈ సేవకుడు ఈ సైన్యమంతా వాళ్ళకోసమే వచ్చిందని స్పష్టంగా గ్రహించాడు. వెంటనే పరుగెత్తుకుంటూ వెళ్ళి, "–అయ్యో నా యేలినవాడా, మనము ఏమి చుయుదమని" (15సి వచనం) అంటూ అరచాడు. అతడు బిగ్గరగా అరవడములోని అర్థం, "అంతా అయిపోయింది! యిక మనం బంధించబడతాం, మనల్ని చంపేస్తారు." యిక్కడ ప్రశ్న ఏమంటే "మనం ఏమిచేద్దాం?" "యిక మనం చేయగలిగిందేమియు లేదు!" "యిక మనకిక ఎలాంటి నిరీక్షణ లేదు గదా!" ఒకవేళ యితడు క్రొత్త పనివాడు అయుంటే అతన్ని మనం మన్నించవచ్చు, – ఎందుకంటే, ఎలీషాగారి తోడున్నంతవరకు ఏమి జరగదు – ఎప్పటికి నిరీక్షణగా నిబ్బరంగా ఉంటుందని.

**యిదొక అద్భుత ప్రపంచం?**

నీవు ఎలీషా సేవకునితో నీవు నిన్ను పోల్చుకోగలవా? ఏదైనా ఒక సందర్భంలో ఈ లోక విధానాన్ని చూసి నీవు విస్తుపోయావా? నీ చుట్టూ అలముకుంటున్న శోధనలు సమస్యలను చూచి ఎలాంటి నిరీక్షణా లేని పరిస్థితులను చూచి నీవు యిరుకున పడియున్నావా? "అయ్యో! నేనేమి చేయాలి?" అంటూ ఘోషిస్తున్నావా, అలా అయితే ఆ సేవకునికి సందేశమనవసరమైయున్నదో అది ఈ రోజు నీకూ కావాలి సుమా.

## భయం లేని ప్రవక్త (6:16, 17)

**అలాంటప్పుడు భయంలోవున్నవారికి యిదొక ఆదరణ**

భయంతో వణకుచున్న తన సేవకుని ఎలీషా ధైర్యపర్చుచున్నాడు: "భయపడవద్దు" (16ఎ వచనం). లేఖన భాగాల్లో తరుచుగా ఈ మాటలు కనిపిస్తుంటాయి. అవి దేవుని ప్రజలకు అన్ని సమయాంల్లో ఉపయోగకరమైన సందేశాలు (మత్తయి 10:28, 31; 1 పేతురు 3:14; ప్రకటన 2:10). కీర్తనకారుడు యిలా వ్రాస్తున్నాడు, "నాతో యుద్ధము చేయుటకు దండు దిగినను నా హృదయము భయపడదు" (కీర్తనలు 27:3ఎ).

మనమెందుకు భయపడకూడదు? ఈ సేవకుడు ఎందుకు భయపడకూడదు? ఎలీషా యింకా యిలా అన్నాడు, "మన పక్షమున నున్నవారు వారికంటె అధికులైయున్నారు" (2 రాజులు 6:16బి; 2 దినవృత్తాంతములు 32:7 చూడు). ఈలోపల ఎలీషా సేవకుడు బైటకెళ్లి ఆ సైన్యం సంఖ్యను ఎంతో లెక్క పెడుతూ వుండియుంటాడు అని నేను ఊహించుకుంటున్నాను. "ఒకటి ... రెండు ... మూడు, ... తొంబై, తొంబై అయిదు అంతా ఒక్క *వంద!*" అంతా లోపల్లోపల సంఖ్యలు లెక్క పెట్టుకుంటున్నాడు. అతడింకా "ఎలీషాగారు, అదొకటి; ఇది *రెండవది* .యిలా లెక్కలేస్తున్నాడంటే అర్థమేమంటే, 'మనలోవున్నవారు వారిలో

వున్నవారి*కంటె* ఎక్కువమంది కదా? అని ప్రశ్నించినట్లున్నది.' "

అప్పుడు ఎలీషా ప్రార్థన చేశాడు, అతడు తన కొరకు ప్రార్థన చేసుకోలేదు సుమా! ఏలీయా ఈ భూమిని విడిచినప్పుడు అతడు, "అగ్ని రథాలను, అగ్ని గుఱ్ఱాలను" చూచాడు (2 రాజులు 2:11). అతడు ఆత్మీయ వాస్తవాలను తన కళ్ళారచూచాడు; దేవుడు తనను తప్పక కాపాడగలడని అతనికి నమ్మకమున్నది. అంతేగాక యిప్పుడు అతను భయపడుచున్న తన సేవకుని కోసం ప్రార్థించుచున్నాడు, "–యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని ఎలీషా ప్రార్థన చేయగా" (17ఎ వచనం). యింతవరకు తన సేవకుడు మామూలు కళ్ళతో చూస్తున్నాడు; అతడు విశ్వాసపు "కళ్ళతో" "చూడవలసియున్నది." 17వ వచనం "పాత నిబంధనలో ఎంతో ముఖ్యమైన వచనం" అంటున్నాడు బర్టన్ కాఫంమేన్.

"యెహోవా ఆ పనివారి కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషా చుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను" (17బి వచనం). దోతానుకు తూర్పుదిశగా గొప్ప పర్వత శ్రేణివున్నది.[8] యింతకుముందే ఆ పర్వత తీరంలో వచ్చిన బీళ్ళు చెట్ల మొక్కలు గుబ్బిరులతో అందం సుందరంగా కనులవిందుగావుంది. యింతలో "హఠాత్తుగా ఆ రథాల గుఱ్ఱముల సైన్య సమూహాలాతో భూమి మీద ఒక వింతగా ఒకే సన్నివేశంగావుంది."[9]

17వ వచనంలోని ప్రతిబింబం బైబిల్లో యిలా సూచించబడింది, "ఆ దూతాళి సమూహం ఆకాశ విశాలలో విహరిస్తున్నట్టుగా ఆ శబ్దం వీనులవిందుగా, ఆ దృశ్యం శోభాయమానంగా పండుగ చేస్తున్నట్టుంది."[10] "ఆ దూతాళి సమూహం" చెప్పబడిన రీతిగా "ఎలీషా చుట్టు" ఒక చక్కని హారంలా చుట్టువుంది (17సి వచనం). యింతకు ముందు దేవుని సేవకుడైన ఏలీయా పరమునకెత్తబడినప్పుడు తోడుగా వెళ్ళినాడు; ఇప్పుడు దేవుని సేవకుడైన ఎలీషాను సంరక్షిస్తున్నాయి.

**భయపడినవారికిప్పుడు ఆదరణ**

ఎలీషా సందేశం ఈ రోజుకు కూడ మనతో మాట్లాడుతున్నట్లున్నది: "భయపడవద్దు, మన పక్షమునను్నవారు వారికంటె అధికులై యున్నారని చెప్పెను" (16ఎ వచనం). ఈ రోజున మనకున్న అత్యవసరం, ఆత్మీయ సత్యాలపట్ల మన మనో నేత్రాలు తెరుచుకోవడమే. భౌతిక నేత్రాలతో మనం చూచామంటే మనలో నిరుత్సాహ నిస్పృహలు చోటుచేసుకుంటాయి. కాని విశ్వాస నేత్రాలతో గనుక మనం చూడగలిగితే మనకెంతో సేద తీరుతుంది, ఉత్తేజితులమవుతాము (హెబ్రీయులకు 11:27).

ఎలీషా చుట్టూ సైన్య సమూహాలు చుట్టియుండగా, దేవుని దూతలు ఆయన ప్రజలను కాపాడుతున్నాయి. దావీదు యిలా వ్రాస్తున్నాడు, "యెహోవాయందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూత కావలియుండి వారిని రక్షించును" (కీర్తనలు 34:7). యింకా కీర్తనాకారుడు యిలా వ్రాస్తున్నాడు, "యెరూషలేముచుట్టు పర్వతములున్నట్లు యెహోవా ఇది మొదలుకొని నిత్యము తన ప్రజల చుట్టు ఉండును" (కీర్తనలు 125:2). క్రొత్త నిబంధనలో కూడ దూతలు అంటే యిలా వర్ణించబడినారు, "మీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?" (హెబ్రీయులకు 1:14).

ఈ దుర్మాత్మల సమూహం అనేదాన్ని నేను సంక్షిప్త పరచడం లేదు (ఎఫెసీయులకు

6:12 చూడు). అది మన హృదయాలపై చెక్కబడవలసియున్నది "మన పక్షమున నున్నవారు వారికంటె అధికులైయున్నారు" (2 రాజులు 6:16బి). "పంన్రెండు సేనా వ్యూహములకంటె" (మత్తయి 26:53), అంటే 72,000 కంటే ఎక్కువ దూతలు. ప్రకటన గ్రంథంలో చూచినట్టు దేవుని యొక్క యుద్ధ సైన్యం "రెండు వందల మిలియన్లు" అని చెప్పబడింది (ప్రకటన 9:16). అంటే ఈ సంఖ్యలు అంకీలన్నీ వున్నవి ఉన్నట్టుగా శబ్దార్ధ ప్రకారం తీసుకోవద్దు. కాని అవన్ని అసంఖ్యాతములైన పరలోక సైన్య సమూహాలను గూర్చి ప్రదర్శిస్తునాయి సుమా!

దూతల గురించి మనకంతగా తెలియదు. ఈ రోజు దూతల గురించి చదివేదంతా ఏదో కట్టుకథలాంటివి అయితే ఒక్క విషయం మాత్రం మనకు తెలుసు! దూతలు సర్వశక్తిమంతుడైన దేవుని ప్రతినిధులు. మన యొక్క యోగక్షేమము గురించి వారికి ఎంతో బాధ్యతవున్నది (కీర్తనలు 91:11). మనలను ఆశీర్వదించడానికి దేవుడు వారిని వాడుకునేవాడు. పాత నిబంధనలో ఎలీషా ఈ విధంగా అన్నాడు: "మన పక్షమున నున్నవారు వారికంటె అధికులైయున్నారు" (2 రాజులు 6:16బి). క్రొత్త నిబంధనలో యోహాను యిలా వివరిస్తున్నాడు: "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు" (1 యోహాను 4:4).

తర్వాత మీరెప్పుడైన ఆత్మీయ పోరాటంలో నిమగ్నమైయున్నట్టయితే నీ పక్షంగా ఎవరు పోరాడుచున్నారో గుర్తించుకోండి. మోషే ఇశ్రాయేలీయులకు యిలా చెప్పాడు, "మీ శత్రువులతో యుద్ధము చేసి మిమ్మును రక్షించువాడు మీ దేవుడైన యెహోవాయే" (ద్వితీయోపదేశకాండము 20:4). హిజ్కీయా తన రోజుల్లోవున్న ప్రజలతో యిలా చెప్పాడు, "మన యుద్ధములను జరిగించుటకును మన దేవుడైన యెహోవా మనకు తోడుగా ఉన్నాడని చెప్పెను" (2 దినవృత్తాంతములు 32:8బి). వారి యుద్ధాలు భౌతికపరమైన మన యుద్ధాలు ఆత్మీయ సంబంధమైనవి, కాని ఆ దేవుడే మాతోవున్నాడు, "మన యుద్ధాలు చేయడానికి," పౌలు అంటున్నాడు, "దేవుడు మన పక్షముగానుండగా మనకు విరోధి ఎవడు" (రోమీయులకు 8:31బి). దేవుడు గనుక మన పక్షముగా, అంటే మనలను సంరక్షిస్తుంటే యిక మనకు విరోధి ఎవరు, అంటే మనలను నాశనం చేయడానికి? దానికి జవాబేమంటే "ఎవరూ లేరు!"

ఎలీషా ప్రార్థన చేశాడు, "–యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరవుమని ప్రార్థన చేయగా" (2 రాజులు 6:17ఎ). యికముందు మనం మన భయాందోళనలతో గనుక నిండియున్నట్టయితే మనం యిలా ప్రార్థన చేయాలి, "ప్రభువా మీరు నన్ను ప్రేమించుచున్నారని, నా గురించి శ్రద్ధ తీసుకొంటున్నారని నేను గ్రహించునట్లు నా మనోనేత్రములను తెరవండి!"

### ముగింపు

"కళ్ళు తెరిపించి, మూయించగల వ్యక్తి" అనే ఈ పఠనాన్ని వచ్చే పాఠాన్ని యింకా ముందుకు కొనసాగించుకొందాం. ఎలీషా, అతని పనివాడు ఎలా తప్పించబడినాడో మనం గ్రహించగలం. యిక తర్వాత జరిగే సంఘటనలు గమనిద్దాం. ఈ పాఠం ముగిసేలోగ మనం మన నేత్రాలు తెరచి చూడాలి అనేది ఎంత ప్రాముఖ్యమో తెలుసుకోవలసియున్నది.

పౌలు యిలా వ్రాస్తున్నాడు, "దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత

అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" (2 కొరింథీయులకు 4:4). నీ రక్షణార్థం క్షేమం కోసం ప్రభువునొద్దకు పారిపోకుండ మనలను అంధులనుగా చేస్తున్నాడు అనడంలో ఎలాంటి అనుమానం లేదు. దేవుని వాక్యంలోని గొప్ప సత్యాన్ని గ్రహించుకుండ మీరు ఏదో కారణంతో మీ కళ్ళు మూసుకొనియుండవచ్చు (చూడు మత్తయి 13:15). జేమ్స్ డబ్ల్యూ కోలాస్‌గారు యిలా వ్రాస్తున్నారు,

> చిన్నవాడుగా, నేను చీకటిలో గనుక వెళుతున్నట్టయితే గట్టిగా కళ్ళుమూసుకొనేవాణ్ణి. కొన్ని సార్లు ఎక్కడో దూరంనుండి వెలుగు పడుతన్న స్థలానికి చేరుకొని మార్గాన్ని చూడగలిగాను, కాని నేని గట్టిగా కళ్ళు మూసుకొనియుంటే తొట్రిల్లి పడిపోయేవాణ్ణీ; మరలా కళ్ళు తెరచి చూచుకుని, అయ్యో నేను కళ్ళు తెరచి చూచివుంటే వాడిపోయేవాణ్ణి కాదు గదా అంటు నా అవివేకానికి నేను బాధపడేవాణ్ణి.
>
> స్నేహితులారా, ఈ రోజుల్లో మీలో వేలాదిమంది మీ జీవిత మార్గంలో కళ్ళుమూసుకొని ముందుకు సాగుచున్నారు. దేవుని అపారమైన ప్రేమను చూడకుండ కళ్ళు మూసుకున్నారు. క్రీస్తు ద్వారా ఆయన సిద్ధంచేసిన విమోచనా కార్యానికి కళ్ళుమూసుకొనియున్నారు. ఆ రోజుల్లో ఎలీషా ప్రార్థించినట్లే నేను కూడ "ప్రభువా వారి నేత్రాలు తెరిచి వారు చూచేలా చేయండి" అని ప్రార్థించుచున్నాను.[11]

ఒక వేళ మీ నేత్రాలను "మూయబడియున్నట్టయితే" ఈ రోజే తెరచుకోండి. దేవుని చిత్తాన్ని గ్రహించండి!

---

సూచనలు

[1]Clyde M. Miller, *First and Second Kings*, The Living Word Commentary series, vol. 7 (Abilene, Tex.: A.C.U. Press, 1991), 339. [2]Ibid. [3]Henry Blunt, *Lectures on the History of Elisha* (Philadelphia: Herman Hooker, 1839), 135. [4]J. Vernon McGee, *Danger and Destiny: Episodes in the Life of Elisha* (Pasadena, Calif.: Thru the Bible Radio Network, n.d.), 20. [5]యితర అవకాశములను గమనించవచ్చు. "బహుశ అతడు వేకువనే లేచేవాడు" నీవు నివసిస్తున్న ప్రాంతానికి తగినట్టుగా ఉపయోగించు. [6]Joe D. Schubert, "Open Our Eyes That We May See," *The Preacher's Periodical* (June 1982): 17. [7]James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Second Kings*, James Burton Coffman Commentaries, The Historical Books, vol. 6 (Abilene, Tex.: A.C.U. Press, 1992), 81. [8]C. F. Keil and F. Delitzsch, "1 and 2 Kings," *Commentary on the Old Testament*, vol. 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendrickson Publishers, 1989), 326. [9]G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary*, vol. 5, *1 & 2 Kings*, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 121. [10]James E. Smith, *The Books of History*, Old Testament Survey Series (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 568.

[11]James W. Nichols, "Lord, Open Our Eyes," *Churches of Christ Salute You: January and February Sermons* (Abilene, Tex.: Herald of Truth, 1955), 9.